పత్రికా ప్రకటన - 4

## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

తేదిః 08.07.2014

### అపార్డ్‌లో కలియ తిరిగిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు.

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మంగళవారం నగరంలోని అపార్డ్‌ను సందర్శించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మామిడి మొక్కను నాటారు. పుస్తక ప్రదర్శనను తిలకించారు. ఫోటో ఎక్జిబిషన్‌ను చూశారు. స్థానిక ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, వాటర్ షెడ్, పర్యావరణం, వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాలు - నివారణ తదితర అంశాలపై అపార్డ్ ఆధ్వర్యంలో రూపొందించిన పుస్తకాలను, ఆడియో వీడియోలను ముఖ్యమంత్రి తిలకించారు. అపార్డ్‌ను తెలంగాణ రాష్ట్ర నవనిర్మాణంలో పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. భారతదేశంలో గ్రామీణాభివృద్ధికి ఆద్యుడైన మొదటి కేంద్ర కమ్యూనిటి డెవలప్‌మెంట్ మంత్రి ఎస్.కె.డె, అపార్డ్, ఎన్ఐఆర్ డి ప్రాంగాణాలలో తిరిగినప్పటి ఫోటోలను ముఖ్యమంత్రి ఆసక్తిగా చూశారు. గ్రామీణాభివృద్ధి కోసం ఎస్‌కెడే చేసిన కృషిని గుర్తు చేశారు.

---------------------------------------------------------------